ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

గుర్రంపోడ్ : కాల్వపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి

గుర్రంపోడ్, ఫిబ్రవరి 25: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని కాల్వపల్లి గ్రామంలో ఎన్ఆర్‌జీఎస్ నిధులు రూ.5 లక్షలతో ఏర్పాటు చేసే సీసీ రోడ్డు పనులను ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీలను నెరవేరుస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కంచర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మారం కౌసల్యాభాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్ష,కార్యదర్శులు తగుళ్ల సర్వయ్య, సూదిని జగదీశ్వర్‌రెడ్డి,నాయకులు చనమళ్ల జగదీశ్వర్‌రెడ్డి, బొమ్ము శ్రీనివాస్, కమతం జగదీశ్వర్‌రెడ్డి, కొత్త నాగరాజు,మేడి వెంకన్న, లింగయ్య, మారయ్య, చంద్రారెడ్డి,సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

దైవ చింతనతో మానసిక ప్రశాంతత

- మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, బీఆర్ఎస్ నాయకులు

చందంపేట(దేవరకొండ), ఫిబ్రవరి 25 : దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తున్నదని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. దేవరకొండ అయ్యప్ప ఆలయంలో ద్వితీయ పుష్కర కుంభాభిషేకంలో భాగంగా నిర్వహించిన చండీ హోమంలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం ఆయనను ఆలయ కమిటీ సన్మానించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముత్యాల సర్వయ్య, నీల రవికుమార్, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, రమావత్ మోహన్‌కృష్ణ, గోసుల అనంతగిరి, కేతావత్ శంకర్‌నాయక్, రమావత్ తులసీరాం, బొడ్డుపల్లి కృష్ణ, సత్యనారాయణ వడ్త్య బాలు, రవి, శోభన్, సైదులు, అంజి, రాంరెడ్డి, చంద్రమౌళి పాల్గొన్నారు.

సత్సంగ్ కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం

కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

చిట్యాల,ఫిబ్రవరి : చిట్యాలలోని సత్సంగ్ కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. హైదరాబాద్‌లోని గమన్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి, జనహిత సేవా ట్రస్ట్ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో 200 మందికి వైద్య పరీక్షలు, ఈసీజీ, 2డీ ఈకో వంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చంద్రశేఖర్ బాసూరి, సుజీత్ కుమార్ త్రిపాటి, అరుణ్ సాహూ, నందకిషోర్, దీప సుందర్ సింగ్, క్రిష్ణవేణమ్మ, మణికంఠ, తుల్జారాణి పాల్గొన్నారు.

ట్యాంకర్‌ను ఢీ కొట్టిన కారు

- వ్యక్తి మృతి.. నలుగురికి గాయాలు

ట్యాంకర్ వెనుక నుంచి ఢీ కొట్టిన కారు

తకట్టంగూర్, ఫిబ్రవరి 25 : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగా ముగ్గురికి తీవ్ర, ఒకరికి స్వల్ప గాయాలయ్యాయి. ఘటన మండలంలోని ఎరసానిగూడెం స్టేజీ వద్ద ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్ కర్నూల్ జిల్లా బాలమూర్ మండలం గద్వాల గ్రామానికి చెందిన గోవిందు బాలయ్య హైదరాబాద్ ఎల్‌బీనగర్‌లోని సహారా హిల్స్ కాలనీలో వాచ్‌మన్‌గా పని చేస్తు అక్కడే నివాసం ఉంటున్నాడు. సూర్యాపేట జిల్లా కోదాడ మండలం ఎర్రవరం ఉగ్ర బాల నర్సింహస్వామిని దర్శించుకునేందుకు కు టుంబ సభ్యులతో కలిసి కారులో బయల్దేరారు. మార్గమధ్యలో ఎరసానిగూడెం స్టేజీ వద్ద కారు రోడ్డు పక్కన పార్కింగ్‌లో ఆగి ఉన్న ట్యాంకర్‌ను వెనుక నుంచి ఢీకొట్టాడు. ప్రమాదంలో గోవిందు బాలయ్య(50) తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. డ్రైవింగ్ చేస్తున్న లింగస్వామితో పాటు గోవిందు చందన, గోవిందు నామీశ్‌లకు తీవ్ర, గోవిందు అలంకృతకు స్వల్ప గాయా లయ్యాయి. క్షతగ్రాతులను నార్కట్‌పల్లి కామినేని దవాఖానకు తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు జరుపుతున్నట్లు ఏఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

భీమారంలో లక్ష్మీతిరుపతమ్మ కల్యాణోత్సవం

- పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీరేశం

కేతేపల్లి: ఇనుపాముల మహాశివరాత్రి వేడుకల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

కేతేపల్లి, ఫిబ్రవరి 25 : మండలంలోని భీమారం గ్రామంలోని లక్ష్మీతిరుపతమ్మగోపయ్యస్వామి కల్యాణ వేడుకలను ఆదివారం భక్తులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొద్ది రోజులుగా తిరుపతమ్మ మాలధరించిన వ్యక్తులు ఆలయంలో పూజలు చేశారు. వేడుకలకు ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పెద బొస్కమాధవి, నాయకులు గుత్తా మాధవరెడ్డి, బొజ్జ సుందర్, బడుగుల నరేందర్‌యాదవ్ పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

మండలంలోని ఇనుపాముల గ్రామంలోని పచ్చలపార్వతీ సోమేశ్వరాలయంలో మార్చి 8,9,10 తేదీల్లో నిర్వహించనున్న మహాశివరాత్రి వేడుకల వాల్‌పోస్టర్‌ను ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ బొజ్జ సుందర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్, నాయకులు బి.దయాకర్‌రెడ్డి, కె.మహేందర్‌రెడ్డి, బి.చలపతిరెడ్డి, టి.సాగర్, అల్లి అంజన్‌కుమార్‌యాదవ్, టి.జితేందర్ యాదవ్ పాల్గొన్నారు.

రైతుల భూములు సేకరించవద్దని ఎమ్మెల్యేకు వినతి

చిట్యాల : మండలంలోని వెల్మినేడులో 396, 418 సర్వే నంబర్లలోని పట్టా, అసైన్డ్ భూములను ఇండస్ట్రియల్ పార్కు కోసం సేకరించవద్దని కోరుతూ ఆ గ్రామానికి చెందిన రైతులు ఎమ్మెల్యే వేముల వీరేశానికి ఆదివారం వినతిపత్రం అందజేశారు. కోట్ల విలువ చేసే భూములను ఎకరాకు రూ. 21 లక్షలు ఇస్తామని, భూములను అప్పగించాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారని వారు తెలిపారు.

ఈ ప్రాంతంలో ఫార్మా కంపెనీల వల్ల ఇప్పటికే పంటలు పండక రైతులు ఇబ్బందులు పడుతుంటే ఉన్న భూములను ఇండస్ట్రియల్ పార్కు పేరుతో ప్రభుత్వం లాక్కునే ప్రయత్నం చేస్తుందని ఆ ప్రయత్నం విరమించి, సాగుకు ఉపయోగంలో లేని ప్రాంతంలో భూములు సేకరించేలా చూడాలని వారు ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో సుర్కంటి సత్తిరెడ్డి, భూపోరాట సమితి అధ్యక్షుడు అంశాల సత్యనారాయణ, సామ రాంరెడ్డి, సింగిరెడ్డి అనంతరెడ్డి, అరూరి శివ, పోలగోని శివప్రసాద్, అరూరి వెంకటేశ్వర్లు, శ్రీశైలం పాల్గొన్నారు.

పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోక పోవడం సిగ్గుచేటు

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

మండలంలోని నర్సాపురంలో ఎండిన చెరువును పరిశీలిస్తున్న రంగారెడ్డి

దామరచర్ల, ఫిబ్రవరి 25 :నాగార్జునా సాగర్ ఎడమకాల్వ పరిధిలో రైతులు, గ్రామస్తులు కరువుతో అల్లాడిపోతుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరించడం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. మండలంలోని నర్సాపురంలో ఎండిన చెరువులు, పంటలను ఆదివారం రైతులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో చెరువులు ఎండిపోయి బోర్లు వట్టిపోయాయని, సాగర్ నుంచి పాలేరుకు నీటి విడుదల చేసిన ప్రభుత్వం ఈప్రాంతంలోని చెరువులను ఎందుకు నింపడం లేదన్నారు. ఎకరానికి 30 వేల ఖర్చుతో వరిపంట సాగు చేసిన సన్నచిన్న కారు రైతులు లక్షలాది రూపాయలు నష్టపోయారని, గత రెండు కార్లనుంచి ఇదే పరిస్థితి నెలకొందన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యుడు డబ్బికార్ మల్లేశ్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు, వినోద్‌నాయక్, పాపానాయక్, దయానంద్ పాల్గొన్నారు.

- చిట్యాల : వర్షాభావ పరిస్థితుల వల్ల వరి పొలాలు ఎండిపోయి ఆర్థికంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేశ్, అవిశెట్టి శంకరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెంలో ఆదివారం ఎండిన వరి పొలాలను సీపీఎం, రైతు సంఘం ఆధ్వర్యంలో పరిశీలించి మాట్లాడారు. సరైన వర్షాలు లేక బొరుబావుల్లో నీరు లేక పంట పొలాలు ఎండి రైతులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర సభ్యుడు ఐతరాజు నర్సింహ, బొబ్బలి సుధాకర్‌రెడ్డి, గుండాల యాదయ్య, బొబ్బలి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎండిపోతున్న పొలాలు

- ఆకారంలో అడుగంటిన భూగర్భజలాలు
- ఆందోళనలో రైతులు

శాలిగౌరారం : అడ్లూర్ శివారులో నెర్రెలు బారిన పొలం

శాలిగౌరారం, ఫిబ్రవరి 25 : పచ్చని పంట పొలాలకు పుట్టినిల్లు శాలిగౌరారం.. అలాంటిది ఎప్పుడూ లేని విధంగా ఏగ్రామానికి వెళ్లిన నెర్రెలు బారిన పంట పొలాలు దర్శనమిస్తున్నాయి. ముందుటేడు నీటితో కళకళాడిన చెరువులు, కుంటలు నేడు వెలవెల బోతున్నాయి. దాంతో బోరు బావుల్లో భూగర్భజలాలు తగ్గి బోర్లు ఆగి పోస్తున్నాయి. ఇప్పుడే ఇలా ఉంటే ఎండలు ముదిరిన కొద్దీ పంటలకు సరిపడా నీరందడం కష్టమేనని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ యాసంగి సాగులో మండలంలో మొత్తం 17వేల ఎకరాల్లో రైతులు వరిని సాగు చేశారు. ఇంకా పొట్ట దశకు రాకముందే..కండ్ల ముందే పంటలు ఎండిపోతుంటే రైతుల గుండె తట్టుకోలేక విలవిలాడుతుంది. ఆకారం గ్రామానికి చెందిన వలిశెట్టి సత్యనారాయణ రెండు ఎకరాల్లో వరి పంటను సేద్యం చేశాడు. తన రెండు ఎకరాల్లో సుమారుగా ఎకరం వరకు పూర్తిగా ఎండిపోయింది. రెండు బోర్లు ఉన్నప్పటికీ భూగర్భజలాలు అడుగంటిపోవడం కారణంగానే పొలం ఎండిపోతుందని వాపోయారు. గతేడాది ఈ సమయంలో నీళ్లు సమృద్ధిగా ఉండి బోరు, బావుల్లో పుష్కలంగా నీళ్లుండేవన్నారు. పెట్టుబడి కోసం రూ. 50వేల వరకు ఖర్చు పెట్టానని రైతు వాపోయాడు. అదే గ్రామానికి చెందిన వల్లపు యాదయ్య సాగు చేసిన పంట పొలంలో నీళ్ల లేక ఎండిపోవడంతో గెర్రెల కాపరులు మేతకు వదిలారు.

5 గ్రామాల్లో సాగునీటికి కటకట..

మండలంలోనే డ్రై ఏరియా గ్రామాలైన బైరవునిబండ, తక్కెళ్లపహాడ్, ఆకారం, వల్లాల, పెర్కకొండారం గ్రామాల్లో సాగు నీటికి ఇబ్బందిగా ఉంది. రైతులు ముందస్తుగా నార్లు పోసినప్పటికీ సరిపడా నీరందక పంట ఏపుగా పెరుగలేదు. ప్రస్తుతం పొట్ట దశలో ఉన్నా.. ఇంకో మాసం రోజులు నీళ్లందిస్తే గాని అవి కూడా చేతికి రాదని మరి కొంత మంది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గోవులు తరలిస్తున్న డీసీఎం పట్టివేత

తిప్పర్తి, ఫిబ్రవరి 25 : విజయవాడ నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా తరలిస్తున్న గోవుల డీసీఎంను ఆదివారం తిప్పర్తి సెంటర్‌లో పోలీసులు పట్టుకున్నారు. విజయవాడ నుంచి హైదరాబాద్‌కు డీసీఎంలో తరలిస్తున్న 25 ఆవులు, 20 గోడే దుడలను పట్టుకున్నారు. డ్రైవర్ రాకేశ్, గోవుల యజమాని షాబాజ్ ఖాన్‌లపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ రాంమూర్తి తెలిపారు. గోవులను చింతపల్లిలోని గోశాలకు తరలించినట్లు తెలిపారు.

మీడియా అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్‌రెడ్డి నియామకంపై హర్షం

నల్లగొండ సిటీ, ఫిబ్రవరి 25: మీడియా అకాడమీ చైర్మన్‌గా ఐజేయూ రాష్ట్ర అధ్యక్షుడు కే. శ్రీనివాస్‌రెడ్డి నియమించడంపై టీయూడబ్ల్యూజే నల్లగొండ జిల్లా కమిటీ ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసింది. సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి, ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, దోటి శ్రీనివాస్ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

హాలియా : మీడియా అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాసరెడ్డి ఎంపిక కావడంపై ఐజేయూ సాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు వద్దిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి కృషి చేయాలని ఆయన కోరారు.

'కాలుష్యాన్ని నివారించండి'

చిట్యాల, ఫిబ్రవరి 25 : వట్టిమర్తి శివారులోని ఎంపీఎల్ కంపెనీ నుంచి వెలువడుతున్న కాలుష్యాన్ని నివారించాలని గుత్తా యువసేన జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో అధికారులను కోరారు. ఈ కంపెనీ వల్ల వెలువడుతున్న కాలుష్యం వల్ల చిట్యాల పట్టణ ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారని నీరు, ఆహారం కలుషితం అవుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

నేనావత్ కమిలి (ఫైల్)

కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 25 : ప్రమాదవశాత్తు 11 కేవీ విద్యుత్ వైర్లు తగిలి షాక్‌తో ఓ మహిళ మృతి చెందింది. ఎస్ఐ రాంమ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వడ్త్యాతండా గ్రామ పరిధిలోని కారోబార్‌తండాకు చెందిన నేనావత్ కమిలి(42) భర్త నేనావత్ హేమ్లానాయక్ తనకున్న రెండెకరాల భూమిలో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. కమిలి శనివారం సాయంత్రం పొలానికి యూరియా చల్లి తిరిగి ఇంటికి వస్తుండగా తీవ్ర గాలి దూమారం రావడంతో 11కేవీ తీగ ఆమెపై పడడంతో షాక్ గుర్రై అక్కడికక్కడే మృతి చెందింది. పొలానికి వెళ్లి కమిలి సాయంత్రం వరకు ఇంటికి రాకపోవడంతో కమిలి కుటుంబ సభ్యులు ఆదివారం ఉదయం పొలానికి వెళ్లి చూడగా విద్యుత్ వైర్ కమిలి మీదపడి ఉండడంతో గమనించిన గ్రామస్తులు విద్యుత్ శాఖ అధికారులతో సమాచారం ఇచ్చి ఎల్‌సీ తీసుకుని విద్యుత్ తీగలను తొలగించారు. ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో స్థానిక ఎస్ఐ రాంమూర్తి ఘటన స్థలాన్ని చేరుకొని మృతదేహం పోస్టుమార్ట నిమిత్తం దేవరకొండలోని ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు. మృతిరాలికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. భర్త హేమ్లానాయక్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాంమ్మూర్తి తెలిపారు.

బొంగోని చెర్వులో విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు పరిపూర్ణం

హోమంలో పాల్గొన్న భక్తులు

చిట్యాల, ఫిబ్రవరి 25 : మండలంలోని బొంగోని చెరువులో గల సీతారామచంద్ర స్వామి ఆలయంలో గణపతి, నంది, జంగ నాగులు, జగత్‌కారిణి, నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు ఆదివారం ముగిశాయి. నాలుగు రోజుల క్రితం ప్రారంభమైన ఉత్సవాలు పూజరులు ప్రభాకర్‌శర్మ, రవి శర్మ, జయంత్ శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు. వినాయక ఆయాన్ని వెలిమినేటి నర్సిరెడ్డి, క్రీ.శే.చంద్రకళ, శివాలయం, నంది విగ్రహం పన్నాల నీరజామహేందర్‌రెడ్డి, వెండి పాదుకలు, జంట నాగులు మానసదేవి, జగత్‌కారిణి విగ్రహన్ని వెలిమినేటి సబిత, వెలిమినేటి బుచ్చిరెడ్డి, కలమ్మ, నవగ్రహాల ఆలయాన్ని బొబ్బల స్వర్ణలతావెంకటేశ్వరరెడ్డి ఆర్థిక సాయంతో నిర్మించారు. దాతలను ఆలయ చైర్మన్ సామిడి సాయికుమార్, సామిడి మోహన్‌రెడ్డి, ఏనుగు గోపాల్‌రెడ్డి, సామ సత్తిరెడ్డి, తీగల శ్రీధర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గోలి మల్లేశ్‌ను సన్మానించారు.

ఘనంగా రాధారుక్మిణి వేణుగోపాలస్వామి జాతర

నాంపల్లి : హోమం చేస్తున్న భక్తులు

నాంపల్లి, ఫిబ్రవరి 25 : మండల కేంద్రం లో రాధా రుక్మిణి వేణుగోపాలస్వామి జాతర మహోత్సవం ఆదివారం నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం హోమం చేసి రథోత్సవం చేశారు. మహిళల కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, పానగంటి వెంకన్న, పూల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం తరలిస్తున్న నలుగురు రిమాండ్

- 35 క్వింటాళ్ల బియ్యం, బొలెరో సీజ్

నీలగిరి/తిప్పర్తి , ఫిబ్రవరి 25 : జిల్లాలోని నకిరేకల్, తిప్పర్తి పోలీస్ స్టేషన్ల పరిధిలో 35 క్వింటాళ్ల రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ చేసి రవాణా చేస్తున్న నలుగురు నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ చందనా దీప్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా టాస్క్‌ఫోర్స్ బృందం ఆయా పోలీస్‌స్టేషన్ల సిబ్బందితో కలిసి నకిరేకల్ మండలం తాటికల్‌లో సురారపు పిచ్చయ్య ఇంట్లో నిల్వ ఉంచిన 10 క్వింటాళ్ల బియ్యం, తిప్పర్తి మండలం మామిడాల స్టేజీ వద్ద మొగిలి ఉపేందర్, మొగిలి నాగరాజు, సాయి కుమార్ ముగ్గురు కలిసి బొలెరోలో తరలిస్తున్న మరో 25 క్వింటాళ్ల బియ్యాన్ని సీజ్ చేసి వాటిని స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. నలుగురు నిందితులతోపాటు బోలెరోను కూడా సీజ్ చేశామని వివరించారు.

కొత్త కార్యవర్గంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి

చెర్వుగట్టు మత్స్యకారుల సంఘం కార్యవర్గం

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 25: మండలంలోని చెర్వుగట్టు గ్రామ మత్స్యకారుల సంఘాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. చైర్మన్‌గా బండమీది లింగస్వామి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా వనం శంకర్, వనం రామలింగం, డైరెక్టర్లు వనం శంకర్, వనం రవి, కుక్కల నర్సింహ, వనం రాజు, వనం శుభం బాబు, పిట్టల రమేశ్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్ల బాలకృష్ణ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

TO-LET
★హుజూర్ నగర్, మెయిన్ రోడ్ నందు 6 షాపులు రెంటుకు కలవు. ఈ ఫోన్ నెంబర్ నందు సంప్రదించగలరు. సెల్: 8121841370.
NT-311624

WANTED
★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All

FINANCIAL SERVICES
★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నోవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311956-All

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	చౌటుప్పల్ : 9182777638

ఆత్మీయ సమ్మేళనం


నిడమనూరు : ఎర్రబెల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

నిడమనూరు, ఫిబ్రవరి 25 : మండలంలోని ఎర్రబెల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో 1985–86, 1986–87 పదో తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ఆదివారం పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రామారావు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత ఎదిగినప్పుడే ఉపాధ్యాయులకు నిజమైన సంతోషం లభిస్తున్నదన్నారు. 37 ఏండ్ల తర్వాత తొలిసారి కలుసుకున్న విద్యార్థులు అప్పటి సంఘటనలు గుర్తు చేసుకుని ఆత్మీయతను పంచుకున్నారు. అనంతరం నాటి గురువులు రామారావు, జవ్వాజి వెంకటేశ్వర్లు, రాంమూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, శోభారాణి, కోటిరెడ్డిను శాలువాలు, మెమోంటోలతో సత్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ నందికొండ రామేశ్వరి, పూర్వ విద్యార్థులు సామల వెంకటేశం, సురుగురు శ్రీనివాస్ రెడ్డి, మీసాల శ్రీనివాస్, సీనియర్ పూర్వ విద్యార్థి, టెలికాం నల్గొండ, ఖమ్మం జిల్లాల మేనేజర్ పి.వెంకటేశం,నందికొండ మట్టారెడ్డి, చిత్రం ప్రసాద్, ఎల్లయ్య, నరేందర్‌రెడ్డి, చిత్రం వెంకటయ్య, కుక్కడపు నారాయణ పాల్గొన్నారు.

ఈదులూరులో..

కట్టంగూర్ : మండలంలోని ఈదులూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1984–85 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం పాఠశాలలో నిర్వహించుకున్నా. గురువులతో పాటు విద్యార్థులు అప్పటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆత్మీయంగా ఒకరినొకరు పలకరించుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు లక్ష్మాణాచారి, లింగారెడ్డి, సాజిద్, మహమ్మద్ అలీను శాలువా, పూలమాలతో సన్మానించి మెమోంటోలను అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, పులి పాపయ్య, మదనాచారి, వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, శ్యామ్ సుందర్, చంద్రశేఖర్ రెడ్డి, ప్రభావతి, సుకన్య, శోభారాణి, సునీత, యాదమ్మ, జయమ్మ, అలివేలు, వెంకన్న, హనుమంతు పాల్గొన్నారు.

గురజాలలో ..

శాలిగౌరారం, ఫిబ్రవరి 25 : మండలంలోని గురజాల జడ్పీ ఉన్నత పాఠశాలలో 1992–93సంవత్సరంలో పదోతరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకొని గత స్మృతులు గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలతో సన్మానించారు. ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కట్టంగూర్ : ఈదులూరు ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల తతసమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

శాలిగౌరారం : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

పగిడిమర్రి వాసికి ఓయూ డాక్టరేట్

బుట్టి శ్యామల

నల్లగొండ సిటీ, ఫిబ్రవరి 25 :కనగల్ మండలం పగిడిమర్రి గ్రామానికి చెందిన బుట్టి శ్యామల ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ సాధించారు. సోషల్ వర్క్ విభాగంలో డాక్టర్ సి.ధీరజ అసోసియేషన్ ప్రొఫెసర్ నిర్ద్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లాలో 'బాలికల చదువుపై సామాజిక ఆర్థిక పరిస్థితుల ప్రభావం' అనే అంశంపై పరిశోధనకు శ్యామల డాక్టరేట్ పొందారు. దాంతో ఆమెకు కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మార్పీఎస్ టీఎస్ నియోజకవర్గ అధ్యక్షుడిగా సత్యనారాయణ

చిట్యాల, ఫిబ్రవరి 25: ఎమ్మార్పీఎస్ టీఎస్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడిగా చిట్యాలకు చెందిన పోలేపల్లి సత్యనారాయణను నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రామాంజి సైదులు మాదిగ ఆదివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కందుల సైదులు, మంద వెంకన్న, పాల కృష్ణ, దాసరి నాగరాజు పాల్గొన్నారు.